# R - 13

## DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మదింపు - I - 2018 - 2019

## తెలుగు

తరగతి : 4) (గరిష్ట మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I | II | | III | IV | V | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | వినడం - మాట్లాడటం, ప్రశంస | చదవడం | | స్వీయ రచన | సృజనాత్మకత | భాషాంశాలు, పదజాలం | |
| | | మౌ | రా | | రాయడం | | |
| కేటాయించిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 | 10 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు ........................................ క్రమ సంఖ్య ....................

**I) వినడం, మాట్లాడడం. (మౌఖికం) : (5 మార్కులు)**

ఎలుక వచ్చి పిల్లిబావ నేమనన్నదీ?
అలుక వీడి తన యింటికి రమ్మనన్నదీ
అసలు పిల్లి అలిగి యేల కూర్చున్నదీ
ఎలుక పిల్ల ఎన్నడేమి పెటలేదనీ
విందుచేతు నేడు నీవు రమ్మనన్నదీ
ఎలుక మాటలాకు పిల్లి నవ్వుకొన్నదీ

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1. గేయకథను లయబద్ధంగా రాగంతో పాడండి.
2. మీ ఇంటిలో విందు చేసినపుడు, ఏమేమి పిండివంటలు చేస్తారు? చెప్పండి?
3. ఎలుక మాటలకు పిల్లి ఎందుకు నవ్వుకొన్నది. చెప్పండి?
4. ఎలుకలను మీరు ఎక్కడెక్కడ చూస్తారు. ఎలుకలు ఉండటం వల్ల మనకు లాభమా? నష్టమా? చెప్పండి.
5. గేయకథను మీ సొంత మాటల్లో చెప్పండి.

[ Turn Over...

II) ధారాళంగా చదవడం -అర్థం చేసుకొని చెప్పడం -రాయడం -మౌఖికం (5 మా॥)

క్రింది పేరాను చదవండి. గీత గీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదవండి, రాయండి.

ఒక చవితి నాడు వినాయకుడు దేవతల పూజలందుకొని చంద్రుడు వస్తున్నాడు. దారిలో వినాయకుని బాన పొట్టను చూచి పురాణాలు నవ్వాడట. దానికి కోపించిన పార్వతీదేవి చవితినాడు చంద్రుణ్ణి చూసినవారికి పూజాక్షతలు వస్తాయని శపించింది. దానికి భయపడిన మునులు, దేవతలు తిరిగి చేయమని కోరారు. పూజచేసి నీలాపనిందలు తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు శాపపరిహారం చెబుతున్నాయి.

2. రాతపరీక్ష : (10 మార్కులు)

అ) క్రింది పదాలను చదవండి. గేయం ఆధారంగా వాటిని జతపరచి రాయండి. 5

| | |
|---|---|
| 1. మూడు రంగుల తోటి | జాతీయ జెండా |
| 2. చక్కగా పాలించు | వెలసిన జెండా |
| 3. విశ్వ మోహనముగా | ముచ్చట గూడి |
| 4. తోడు నీడయి | వెలిగిన జెండా |
| 5. వీర భారత జాతి | ధర్మచక్రమ్ముగూడి |

ఆ) 'చిలుక సందేశం' గేయం ఆధారంగా ఈ పదాలు చదవండి. అవి వేటి గురించి చెబుతున్నాయో రాయండి. 5

1. పల్లెకే అందం ..............................
2. నెమరువేస్తాయి ..............................
3. ముక్కు చిత్రంగా ఉంది ..............................
4. దోరగా పండిన ..............................
5. రాగాలు తీస్తాయి ..............................

[ Contd...3

III) రాయడం, స్వీయరచన. (15 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి. $6 \times 2\frac{1}{2} = 15$

1. బంగారు పంజరం చేయించి పెడతామని పిల్లలు అడిగినా చిలుక ఎందుకు రానంది.

2. ఎలుక ఇంటికి వచ్చిన పిల్లికి రకరకాల పిండివంటలు చేసి సకల మర్యాదలు చేశాయి కదా! మీ ఇంటికి వచ్చిన అతిథులకు మీరు ఎలా మర్యాద చేస్తారు?

3. 'మన నగరాలు విభిన్న మతాలకు, సంస్కృతులకు నిలయం' ఎందుకు?

4. మన జెండా వీరుల త్యాగానికి గుర్తు అని ఎలా చెప్పగలవు?

5. "ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే బాబూ"! అని కాగితపు సంచి అంది కదా! ఈ పరిస్థితిని మార్చాలంటే మనమేం చేయాలో రాయండి.

6. తిమ్మరుసు ఎలాంటివాడు? మూడు వాక్యాలు రాయండి?

IV) సృజనాత్మకత (5 మార్కులు) :

1. క్రింది గేయాన్ని పొడిగించి రాయండి. $2\frac{1}{2}$

పోదాం పోదాం పల్లెకు పోదాం ..............................

పల్లెను చూసి పరవశించుదాం ..............................

చుట్టు ఎత్తుగ కొండలుంటవి ..............................

పచ్చ పచ్చని పొలాలుంటవి..............................

..............................

[ Turn Over...

2. 'జాతీయ జెండా' పాఠంలోని మొదటి రెండు పాదాలు చదవండి. దానికి అనుగుణంగా చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. దాని గురించి రాయండి. చెప్పండి. $2^1/_2$

V) భాషాంశాలు (పదజాలం). (10 మార్కులు) :

అ) క్రింది వాక్యాలను చదవండి. విశేషణ పదాలను రాయండి. 3 x 1 = 3

1. చక్కెర తియ్యగా ఉంటుంది. ........................................

2.- అత్తరు మంచి వాసన కలిగి ఉంటుంది ................................

3. కాటుక నల్లగా ఉంటుంది. ........................................

ఆ) క్రింది వాక్యాలను చదవండి. ఏ కాలంలో ఉన్నావో రాయండి. 2 x 1 = 2

1. గీత సినిమా చూసింది. ........................................

2. వైష్ణవి బొమ్మలు గీస్తూ ఉన్నది. ........................................

ఇ) గీత గీసిన పదాలకు సరియైన అర్థాలు గుర్తించండి. 2 x 1 = 2

1. ఎలుక ముందు, పిల్లి వెనక <u>ఏగుచున్నవి.</u> ( )

ఎ) ఆడుతున్నాయి ఆ) పాడుతున్నాయి ఇ) వెళుతున్నాయి

2. మా ఇంట్లో బొద్దింకలు <u>కొల్లలుగా</u> ఉన్నాయి ( )

ఎ) తక్కువ ఆ) ఎక్కువ ఇ) కొద్దిగా

ఈ) క్రింది వాక్యాలను చదవండి. క్రియాపదాలకు ముందు విశేషణం చేర్చి రాయండి. 3

ఉదా : అనన్య పాట పాడింది. అనన్య పాట <u>చక్కగా</u> పాడింది.

1. ఈశ్వర్ పరుగెత్తాడు. ........................................

2. వహీదా బొమ్మలు చేసింది. ........................................

3. సింహం గర్జించింది. ........................................